

# తాళ్ళపాకవారి పదములు

## శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

30

అన్నమయ్యాగారి రచన: (సంపు ౨; ప. ౧౨)

బౌళిరాగం - త్రిపుటతాళం

[పల్లవి]

(౧) , , గప ధసా, సా । ససా నిసనిధ ధపా, । పా, గాప ధానిధ పా । పగ ధప ధా, ,
అ య్యా యే మ రి నా డ నే న ప్పు డే మై యుం టి నో

(౨) , , గప ధారిస సాగరి । రిసా సనిధా ధపా, । పధగ గాప ధారిస సనిధా । పగపధ నిపధా, ,
అ య్యా యె మ రి నా డ నే న ప్పు డే మై యుం టి నో

(3) , , గప ధసరి గారి రిగ । రిససా సరిని ధపనిధపా । పధగ గాప ధధగరి సనిధా । పగధపనిధ ధా, ,
అ య్యా యి , మ రి నా డ నే , , న ప్పు డే మై యుం టి నో

(౧) , , గప ధస నిధ ధప । పాగ గపగ గరిసా । , సధ సరిగారి । గా, , , , ,
అ య్యె డ నీ దా స నై తే ఆ ద రిం తు గా

(౨) , , గప ధరి సరి సనిధప । గపధసనిధ పగారి సా । , సాసధ సరిగరిగపపగ । గపధసరిగరిరిసని ధధపప
అ య్యె డ నీ దా స నై తే ఆ ద రిం తు గా
రిసరి గప ధాగరిరిససా, , ॥
అ య్యో

[చరణం]

, పధపా, ప । పా, పగధప ధా । , పగపప ధనిధప । పగపాధపపగ గరిసా
అ ల్లి నా డు బా లు డ వై ఆ వు ల గా చు వే ళ

, సరిగా గరి । గపగ పధప గరిసా । , పరి గపాగ । పధప ధనిధ పా, ,
గొ ల్ల ర దూ డ నై తే చే రి కా తు వు గా

(౧) , ససా నిధపా । పాగ పధప పాధపధా । , పగపా ధసా, । సరిగరి, సా నిసనిధధపపగ
వ ల్లె గా వి టుం డ వై తే ప ల్లె లో నుం డే నా డు

(౨) పధ సరిసరి సనిధా పా । పధపధధరి సనిధా పధ । ధ ,, ,, ,, నిసనిధధా
వ ల్లె గా వి టుం డ వై తే నా డు

, పధసరి గరి గా । రిగసా, నిసనిధపా । , పగాప ధసా, నిధపా । పగధపధా పగపపధధపప
గొ ల్లె త నై నా న న్ను కూ డు కొం దు వు గా
గరిసరి (అయ్యో)

**ఇట్లే క్రింది చరణములు :**

(౨) మేలిమి రామావతార - వేళ రాయిరప్పలైన
కాలు మోపి బ్రతికించి - కాతువుగా;
వాలిసుగ్రీవులవద్ద - వానరమై వుండివాను,
ఏలి నన్ను బనిగొని - యీడేర్తువు గా! ॥ (అయ్యో)

(3) వారిధిలో మత్స్యకూర్మా - వతారములైననాడు
నీరులో జంతువ నైన - నీవు గాతువు గా;
ఈ రీతి శ్రీవెంకటేశ - యేలితివి నన్ను నిట్టె
మోరతోపున నిన్నాళ్లు - మోసపోతి గా! ॥ (అయ్యో)

**లఘుటీక :** దాసిని=దాసుడను. 'స్త్రీప్రాయ మితరత్సర్వం' అన్నట్లు భక్తులందఱు భగవదపేక్షయా దాసీలే; వల్లెగా=అంగీకారముగా, బుద్ధిపూర్వకముగా: ఈడేర్తువు=కృతార్థుని జేసియుందువు; మోరతోపు=పరాఙ్ముఖత్వము.

**ముద్రితపాఠములు :** యేమరి సేనా డప్పుడే; ఘోరతోపున.

---

## గాలిమేడ

(11వ పేజీ తరువాయి )

బంగళా చూస్తే, ఆ పూలచెట్లు, ఆ పరిశుభ్రతతో రమణీయంగానే వున్నది... ఆ క్షణం ఆకుర్రవాడిని లోలోన మెచ్చుకున్నది... తన కొడుకు నేవిధంగా శశి పెంచుతున్నదో అడగాలి.

వెంటనే తనకొడుకుని విచిత్రంగా ఆమె చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి...గుర్తుకొస్తూనే కమలహృదయం కంపించింది ... కంపంచే హృదయంతో నడుస్తున్న కమలకు ఆ గృహాంతర వాతావరణం, ఆ చీకటి, ఆ నిర్మానుష్యత, భయం పుట్టించాయి... చటుక్కున్న తనవనక అడుగుల సవ్వడి వినవచ్చింది... కంపంతో కమల తిరిగిచూసే సరికి వొక ముసలమ్మ నిలుచుని వుంది.

"యెవరికోసం తల్లీ వెదుకుతున్నావ్? "అడిగింది ఆమె.

"శశిగారు వున్నారా?" కమల ప్రశ్నించింది.

"లేదమ్మా! యెవరో బంధురాల్ని కలుసుకునేందు కని యిప్పుడే బయటి కెళ్లింది... యిప్పుడే వస్తుంది... యిలా వచ్చి కూచో తల్లీ...! నేనీ యింట్లో దాసీని!

కమల మాట్లాడకుండా ఆ ముసలావిడ చూపించిన గదిలో ఒక కుర్చీలో ఆసీనురాలైంది... వెళ్లిపో బోతున్న ముసలావిడని పిలిచింది కమల.

"యీ యింట్లోవున్న పిల్లవాడేడీ?"

"యే పిల్లవాడమ్మా?"

"యిం కెవరు?... మీ యాజమానురాలి బంగారు బిడ్డడు!"...

కొన్ని క్షణాలవరకు దాసి మౌనంగా నిల్చున్నది, విగ్రహంలా... తర్వాత చెప్ప సాగింది:

"ఇదొక విచిత్రగాథ తల్లీ!... యజమానురాలు చెప్పే కథను నమ్మ రన్నమాట!... ఆమెకు తనభర్త చనిపోయిన నెల తర్వాత వొక అనాకారిబిడ్డడు కలిగాడు ... వాడుపెరిగి పెద్దవాడై తన ముసలితనంలో తనకు ఆసరాగా వుంటా డని ఆశించింది... అయితే పాపం ఆ బిడ్డడు పుట్టిన కొద్ది రోజులకే నిమోనియా జ్వరంతో చనిపోయాడు. ఆదెబ్బ నామె తట్టుకోలేకపోవడం మూలంగా మతి చెడింది. డాక్టర్లు ఆమె కెలాంటి ప్రమాదం లే దంటారు. అయితే విచిత్ర మేమిటమ్మా అంటే తన కొడుకు పోయాడని ఆమెకు గుర్తే లేదు! రోజూ కొడుకుని మాస్తుంది; మాట్లాడుతుంది; యెలా ప్రవర్తించాలో చెబుతుంది, వాడినిగురించి తీయని కలలు కంటూ వుంటుంది... ఆ ఆశే లేకపోతే ఆమె జీవించేది కాదేమో— ఆ కొడుకును గురించి ఆమె రోజూ మాటలు చెబుతుంటే నాగుండె తరుక్కు పోతుంది తల్లీ!

ద్వారంలో యెప్పుడు వచ్చి నిల్చున్నదో మరి శశి... ఆమెను చూచి కమల నిర్ఘాంతపోయింది. శశి నవ్వుతూ అంది!" మీరు వచ్చారా? రరండి— మా అబ్బాయిని చూపెడతాను...ఆటలాడానికి వెళ్లాడు... యెంత తెలివైనవా డనుకున్నారు— ప్రతి పరీక్షలో ఫస్టు! నా కష్టాలు గ్రహించి డబ్బు లిమ్మని మారాం చేయడు ... నిజంగా వాడు దేవతే. అదుగో రానే వస్తున్నాడు మాటల్లోనే!...కిటికీలోంచి చూడండి...యేదో పెద్దమనిషిలా దీర్ఘంగా యోచిస్తూ,యెంత ఠీవిగా వస్తున్నాడో...!

ఖాళీరోడ్డు కేసి శశి చూపెడుతోంది... కమల మనసులో యేదో చటుక్కున మెరిసినట్టయింది. యెవరిమాటా వినిపించికొనకుండా అతి వేగంగా యింటిదోవ బట్టింది, ఆ విచిత్ర వ్యక్తిని గురించి ఆలోచనలు అదేవేగంతో పరుగెడుతూంటే...

ఇల్లు జేర్తూనే తన పిల్లలమీద కలిగిన అసహ్యం వొక్కసారిగా మాయమైంది. అందరినీ యెంతో ప్రేమదీర ముద్దాడింది, "నా బంగారు బిడ్డలూ," అని సంబోధిస్తు—

* * *

నెలరోజుల తర్వాత కమల తన ఆఖరిబిడ్డను శశి కిచ్చివేసిం దని క్లబ్బులో అందరూ అనుకుంటున్నారు... శశి పూర్వంలాగే ఆ కుర్రవాడిని క్లబ్బులోకి తీసుకొచ్చి పొగడ్తూనే వుంది... అందరూ వింటూనే వున్నారు... అయితే శశికి తన పూర్వం "అపురూపం బిడ్డడు" లే డని యిప్పు డున్నవాడు వేరే నని మాత్రం తెలీదు!

["హార్" ఆంగ్లరచన ననుసరించి.]